క్లుప్తంగా

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



కోదాడలో విరాళాలు సేకరిస్తున్న విద్యార్థులు

కోదాడ : ఇటీవల కోదాడ ప్రాంతంలో సంభవించిన వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందుకొచ్చారు. వరద బాధితుల సహాయార్థం శనివారం పట్టణంలోని పలు దుకాణాల్లో ఉపాధ్యాయులు కలిసి వారు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో సేవా భావం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. సేకరించే విరాళాలను బాధితులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, విశ్రాంత ఎంఈఓ గగ్గినపల్లి సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, శ్రీనివాసరెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పేరెంట్స్‌ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం పేరెంట్స్‌ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పేరెంట్స్‌ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా జిల్లేపల్లి వీరస్వామి, కోశాధికారిగా కాంపాటి సావిత్రి, కార్యవర్గ సభ్యులుగా పప్పుల రవి, రవి, శ్రీదేవి, వెంకన్న, అంబేద్కర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్‌ చింతల వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ నాయకుల పరామర్శ



లింగయ్యను పరామర్శిస్తున్న నాయకులు

మోతె : మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ కార్యకర్త బొల్లం లింగయ్య శుక్రవారం పాము కాటుకు గురై ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు ఆయనను పరామర్శించారు. పులి ఈదయ్య, నర్సింహాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మేటి అశోక్‌రెడ్డి, నల్ల ప్రసాద్‌, బొల్లం యలమంచి ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌ బుక్స్‌, బ్యాగ్‌ల పంపిణీ



నోట్‌ బుక్స్‌, బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న ఆశా జ్యోతి ఫౌండేషన్‌ సభ్యులు

నడిగూడెం : మండల పరిధిలోని రామాపురంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఎన్‌ఆర్‌ఐ వెలిగేటి కరుణాకర్‌ సహకారంతో ఆశా జ్యోతి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో రూ.20 వేల విలువైన నోట్‌ బుక్స్‌, బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపేందర్‌, ఉపాధ్యాయులు గరిడేపల్లి రామదాసు, సుధాకర్‌, రాంబాబు, వీరబ్రహ్మం, శ్రీనివాస్‌, రమేష్‌, జానీ భేగం, తదితరులు పాల్గొన్నారు.

‘మిట్స్‌’లో ఇంజనీర్స్‌ డే



విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధ్యాపక బృందం

చిలుకూరు : మండలంలోని మిట్స్‌ ఇంజనీరింగ్‌ కళాశాలలో శనివారం ఇంజనీర్స్‌ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌ మధిర ప్రీతిరెడ్డి మాట్లాడారు. దేశ విదేశాల్లో రాణిస్తున్న విద్యార్థులందరూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న వారే అని అన్నారు. ఇంజనీర్స్‌ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ మధిర గౌతమ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ ఉమామహేశ్వరరావు, వైస్‌ ప్రిన్సిపాల్‌ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం.. సర్వరోగ నివారిణి

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల సన్‌రైజ్‌ పాఠశాలలో పత్రీజీ మెడిటేషన్‌ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ అల్తాఫ్‌ హుస్సేన్‌ మాట్లాడారు. ధ్యానం చేయడంతో మనిషిలోని సర్వరోగాలను నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజింగ్‌ సెక్రటరీ లావణ్య, మోహన్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరకు వేళాయె

- నేటి నుంచి పండుగ ప్రారంభం
- పూజల్లో పాల్గొననున్న మంత్రి ఉత్తమ్‌
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



ముస్తాబైన ముత్యాలమ్మ ఆలయం



ఆలయంలో కొలువైన అమ్మవారు

హుజూర్‌నగర్‌ : పట్టణంలో అనాదిగా కులమతాలకు అతీతంగా జరుపుకునే ముత్యాలమ్మ జాతరకు అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. మూడు రోజుల పాటు జాతరను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 15వ తేదీ (ఆదివారం) ఊరచెరువు గట్టున కొలువై ఉన్న పెద్ద ముత్యాలమ్మకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు పెడతారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి చీర, సారెలను భుమర్పిస్తారు. కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. 16న మూడు గుళ్ల ముత్యాలమ్మ ఆలయంలోని చిన్న ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. 19న కనకదుర్గమ్మ అమ్మవారికి మహిళలు బోనాలతో మొక్కులు చెల్లిస్తారు. జాతరలో భాగంగా రైతులు, ప్రజలు ప్రభలను అలంకరించి వాటిని ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లపై కట్టి మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారి అనుగ్రహం పొందుతారు. వేడుకల సందర్భంగా మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు వీధుల్లో దోమల నివారణకు స్ప్రే చేయించడం, బ్లీచింగ్‌ చల్లించడం, తదితర ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. విద్యుత్‌ అధికారులు లైటింగ్‌ ఏర్పాట్లు చేశారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర సందర్భంగా పట్టణంలో ఆంక్షలతో ట్రాఫిక్‌ క్రమబద్ధీకరించనున్నట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు.

హాజరుకానున్న మంత్రి ఉత్తమ్‌

పట్టణంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతరకు ఆదివారం మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌, కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు మంత్రి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారని పేర్కొన్నారు.

జాతరకు పటిష్ట బందోబస్తు

- ఎస్పీ సన్‌ప్రీత్‌ సింగ్‌



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ ప్రీత్‌ సింగ్‌

హుజూర్‌నగర్‌ : పట్టణంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌ సింగ్‌ తెలిపారు. శనివారం ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణాన్ని, జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజలు ముత్యాలమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. ఆలయ ప్రాంగణం వద్ద ట్రాఫిక్‌ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్‌ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదనపు ఎస్పీ, డీఎస్పీల ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, 8 మంది ఎస్‌ఐలు, 130 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ వెంట కోదాడ డీఎస్పీ శ్రీధర్‌ రెడ్డి, హుజూర్‌ నగర్‌ సీఐ చరమందరాజు, ఎస్‌ఐ ముత్తయ్య, సిబ్బంది ఉన్నారు.

గణేశ్‌ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



బేతవోలులో వీర్లదేవి చెరువు వద్ద గణేశ్‌ నిమజ్జన స్థలం పరిశీలిస్తున్న సీఐ రజితారెడ్డి, పోలీసులు

చిలుకూరు : గణేశ్‌ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోదాడ రూరల్‌ సీఐ రజితారెడ్డి అన్నారు. మండలంలోని బేతవోలులో గల వీర్లదేవి చెరువు వద్ద గణేశ్‌ నిమజ్జన స్థలాన్ని శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలి



వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్‌, ఉపాధ్యాయినులు

హుజూర్‌నగర్‌ : విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలని మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్‌ రెహానా బేగం అన్నారు. శనివారం పట్టణంలోని మైనార్టీ పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు హిందీ అక్షరాల ఆకారంలో కూర్చుని ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు హిందీ వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం హిందీ టీచర్‌ సాబేరాను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన బ్యాగులు, స్టేషనరీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు



ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : సీపీఎం జాతీయ నేత సీతారాం ఏచూరి మృతి ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం చింతలపాలెంలో ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుందర మాహేశ్వరరెడ్డి, వట్టెపు సైదులు, హుసేన్‌, పుల్లయ్య, జానిమియా, రామిరెడ్డి, మస్తాన్‌, రామయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, గోవిందరెడ్డి, భాస్కర్‌ రెడ్డి, శ్రీను, నరేంద్రబాబు, అజీమ్‌ పాషా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత



కొమరబండలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్‌ మామిడి పద్మావతి

కోదాడరూరల్‌ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో ఇటీవల వర్షాలతో వరద ముంపుకు గురైన 60 కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన బియ్యం, నిత్యావసర సరుకులను 10వ వార్డు కౌన్సిలర్‌ మామిడి పద్మావతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరద బాధితులకు నష్ట పరిహారం కూడా అందజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మామిడి రామారావు, బత్తుల కృష్ణ, వీరబాబు, నాగుల్‌, మురళి, పైడిమర్రి వెంకటేశ్వర్లు, పాల్‌, మల్లయ్య, జానీమియా తదితరులు ఉన్నారు.

ఏయూ స్మాల్‌ ఫైనాన్స్‌ బ్యాంక్‌ ఆధ్వర్యంలో..

వరద ముంపుకు గురైన తొగర్రాయి, కూచిపూడిలో బాధిత కుటుంబాలకు ఏయూ స్మాల్‌ ఫైనాన్స్‌ బ్యాంకు కోదాడ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరులకులు పంపిణీ చేశారు. బ్రాంచ్‌ మేనేజర్‌ శ్రీకాంత్‌, సిబ్బంది నవీన్‌, శివ, రామకృష్ణ, శ్రీను, ఉదయ్‌ ఉన్నారు.

నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలు



రామాపురం వద్ద నెర్రెలుబారిన పొలం

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం వద్ద ఈ నెల 1వ తేదీన సాగర్‌ ఎడమ కాల్వ కట్టలు తెగడంతో ఎడమ కాల్వకు సాగర్‌ నీటిని నిలిపివేశారు. నీరు రాక రెండు వారాలు కావడంతో నడిగూడెం మండలంలోని రామాపురం, చాకిరాల, రత్నవరం, సిరిపురం, శ్రీరంగాపురం, కాగిత రామచంద్రాపురం గ్రామాల పరిధిలో నాట్లు పెట్టిన వరి పొలాలు ఎండిపోతున్నాయి. పొలాలు నెర్రెలు బారుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు కాల్వ మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందజేత



సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేస్తున్న మాజీ ఎంపీపీ, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు

హుజూర్‌నగర్‌రూరల్‌ : సీఎం రిలీఫ్‌ ఫండ్‌ పేదలకు వరం లాంటిదని హుజూర్‌నగర్‌ బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌ దేశ్‌ముఖ్‌ అన్నారు. హుజూర్‌నగర్‌ మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన లబ్ధిదారులు గువ్వల అరుణ, సురభి శాంతమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను శనివారం మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌తో కలిసి ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సాయం కోసం ఎదురుచూపు

- వరదలతో పంటలు నీటమునిగి వేల ఎకరాల్లో నష్టం
- అప్పులు చేసి సాగు చేపట్టిన పలువురు రైతన్నలు
- ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకోలు



మంచ్యాతండా వద్ద వరదకు కొట్టుకుపోయిన పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

మఠంపల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మఠంపల్లి మండలంలో 2 వేల ఎకరాల వరి పంట, 400 ఎకరాల పత్తి, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. యాతవాకిళ్ల వద్ద గల వేములూరు రిజర్వాయర్‌ ఉప్పొంగి అలుగు పోయడంతో వాగు పరిధిలోని యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, కామంచికుంటతండా, చెన్నాయిపాలెం, కిందితండా, వరదాపురం, మంచ్యతండా గ్రామాల పరిధిలోని వందలాది ఎకరాల వరినాట్లు కొట్టుకుపోయాయి. పొలం గట్లు, కాలువలు ఆనవాళ్లను కోల్పోయాయి. మఠంపల్లిలోని మామిళ్లచెరువు, చౌటపల్లి ఊర చెరువులు, పాచ్యాతండా వద్ద వేములూరు ఎడమ కాలువ కట్టలు తెగి వరద బీభత్సం సృష్టించడంతో వందలాది ఎకరాల పంటపొలాలు నీటమునిగాయి. మఠంపల్లి, పెదవీడు, రఘునాథపాలెం, గుండ్లపల్లి గ్రామాల పరిధిలోని వందల ఎకరాల పత్తి, మిర్చి తోటలు భారీ వర్షాలకు పూర్తిగా నాశయమయ్యాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన పంటలు కళ్లముందే నాశనం కావడం, వ్యవసాయ భూములు ఇప్పట్లో సాగుకు పనికిరాకుండా తయారు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి సాగుకు పెట్టుబడి పెట్టామని, వరదలు ముంచెత్తి నష్టాన్ని మిగిల్చాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరితగతిన పంట నష్టానికి పరిహారం అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ అందించే సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

పరిశీలిస్తున్న అధికారులు..

మండలంలో భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. నీట మునిగిన పంట పొలాలను వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలిస్తున్నారు. నష్టంపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని చెబుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



అప్పు చేసి రెండు ఎకరాల్లో వరి సాగు చేశాను. ఇటీవల వచ్చిన వరదలతో పొలమంతా కొట్టుకుపోయింది. తీసుకున్న అప్పు ఎలా తీర్చాలో తెలియడం లేదు. ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి మమ్మల్ని ఆదుకోవాలి.

–మాళోతు బజ్జి, కిందితండా

5 ఎకరాలు కొట్టుకుపోయింది



అప్పులు చేసి రూ.లక్ష పెట్టుబడితో 5 ఎకరాల్లో వరినాట్లు వేశా. వర్షాలకు వేములేరు వాగు ఉప్పొంగడంతో వరి పొలం పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి.

– భూక్యా భద్యానాయక్‌, చెన్నాయిపాలెం

గణనాథుల నిమజ్జనాలు.. భక్తులకు అన్నదానాలు



నేరేడుచర్ల : గణనాథుడి శోభాయాత్రలో కోలాటం వేస్తున్న విద్యార్థులు



కోదాడరూరల్‌ : 17వ వార్డులో అన్నదానం ప్రారంభిస్తున్న పాండురంగారావు, తదితరులు

నేరేడుచర్ల : గణేశ్‌ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని జాన్‌పహాడ్‌ రోడ్డులో గల ఎస్‌ఆర్‌కే అపార్ట్‌మెంటు, రాఘవేంద్ర కాలనీల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్‌ చైర్మన్‌ బచ్చలకూరి ప్రకాశ్‌, వైస్‌ చైర్‌ పర్సన్‌ అలక సరిత, ఎస్‌ఐ రవీందర్‌నాయక్‌, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డిలు ప్రారంభించారు. అదేవిధంగా శ్రీఅంజలి, ప్రగతి స్కూళ్లలో ప్రతిష్ఠించిన వినాయకుల నిమజ్జన శోభాయాత్రను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళలు కోలాటాలు, భజనలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల డైరెక్టర్‌ అలక సైదిరెడ్డి, కొప్పుల భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు భూక్య గోపాల్‌, పారేపల్లి శేఖర్‌రావు, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ తాళ్ల సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, మోతీలాల్‌, వాసవీ క్లబ్‌ వైస్‌ గవర్నర్‌ రాచకొండ విజయలక్ష్మి, కందిబండ వాసంతి, సుంకర ప్రదీప్తి, అంజయ్య, కిరణ్‌కుమార్‌, లక్ష్మణ్‌, శ్రీనివాస్‌రావు, రాంబాబు, నాగభూషణం, ఉపాధ్యాయులు జానకిరాములు, నాగప్రసాద్‌, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

చిలుకూరులో వినాయకుడికి సీఐ పూజలు

చిలుకూరు : మండల వ్యాప్తంగా గణేశ్‌ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం కోదాడ రూరల్‌ సీఐ రజితారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఏఎస్‌ఐ, భక్తులు పాల్గొన్నారు.

17వ వార్డులో అన్నదానం

కోదాడరూరల్‌ : గణేశ్‌ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణ పరిధిలోని 17వ వార్డులో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డీసీసీబీ మాజీ చైర్మన్‌ ముత్తవరపు పాండురంగారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, హరిప్రసాద్‌, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, మల్లికార్జున్‌ తదితరులు ఉన్నారు.

విజయగణపతి ఆలయం వద్ద..

పట్టణంలోని విజయగణపతి ఆలయం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద ఏర్పాటు చేసిన అన్నదానాన్ని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ సామినేని ప్రమీల ప్రారంభించారు. కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలి

గరిడేపల్లి : ప్రజలందరిపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ఎస్‌ఐ చలిగంటి నరేష్‌ అన్నారు. మండలంలోని కొత్త అప్పన్నపేట గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎస్‌ఐని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : గణేశ్‌ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద శనివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మిట్టగూడెంలో..

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని వేపలసింగారం ఆవాస గ్రామం మిట్టగూడెంలోని 11వ వార్డులో రామాలయం రైడర్స్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణేశ్‌ విగ్రహం వద్ద శనివారం దాతలు మాజీ సర్పంచ్‌ అన్నెం శిరీషాకొండారెడ్డి, చక్కెర శంకర్‌రెడ్డి –చంద్రకళ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్‌ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో కుంకుమ పూజలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని పాతబస్టాండ్‌ సెంటర్‌లో గణేశ్‌ విగ్రహం వద్ద శనివారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు బీవీ రామారావు, గాయం రాంచంద్రారెడ్డి, సాంబయ్య, మట్టయ్య, గోపి, బాలకృష్ణగౌడ్‌ సురేష్‌గౌడ్‌ రాములమ్మ, నాగమణి, జయమ్మ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



చిలుకూరులో వినాయకుడికి పూజలు చేస్తున్న కోదాడ రూరల్‌ సీఐ రజితారెడ్డి, ఏఎస్‌ఐ, భక్తులు



నడిగూడెంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



హుజూర్‌నగర్‌రూరల్‌ : మిట్టగూడెంలో అన్నదానం ప్రారంభిస్తున్న దాతలు



కోదాడ : వేలంలో దక్కించుకున్న లడ్డూను అందజేస్తున్న నిర్వాహకులు



మఠంపల్లిలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం



కోదాడరూరల్‌ : అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కోదాడరూరల్‌ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల శ్రీనివారావు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా శనివారం కోదాడ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్‌ నాయకులు డాక్టర్‌ సూర్యనారాయణ, డాక్టర్‌ శ్రీనివాసరెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, రాపోలు సూర్యనారాయణ, నళిని, శ్రీనివాస్‌, నవీన్‌ తదితరులు ఉన్నారు.

17న సాయుధ పోరాట వార్షికోత్సవం

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఈ నెల 17న తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్‌ తెలిపారు. శనివారం స్థానికంగా నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు నందిపాటి మట్టయ్య, చామకూరి వెంకటప్పయ్య, మండల సైదులు, బత్తిని రాములు, ఎస్‌కె మన్సూర్‌, తిరుపయ్య, నర్సయ్య, వీరయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో ఈనెల 21వ తేదీన జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. శనివారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు.

కొమురయ్య మృతి పార్టీకి తీరని లోటు

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామ సీపీఐ (ఎంఎల్‌) న్యూడెమోక్రసీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకుడు వల్లపుదాసు కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన మృతదేహంపై పార్టీ నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. న్యూడెమోక్రసీ నాయకుడు మేకల కనకారావు మాట్లాడుతూ కొమరయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో కామళ్ల నవీన్‌, గండు నాగేశ్వరరావు, లక్ష్మయ్య, సాంబయ్య, శ్రీను, సతీష్‌, ముత్తయ్య, నాగయ్య, నర్సయ్య, లచ్చయ్య, సంతోష, సువార్త, రేణుక, మల్లమ్మ, అంజయ్య పాల్గొన్నారు.

మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌గా సాయి ఈశ్వరి

నడిగూడెం : మండలంలోని కరివిరాల మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌గా సాయి ఈశ్వరి శనివారం విధుల్లో చేరారు. మునగాల మోడల్‌ స్కూల్‌ నుంచి ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌కే.షరీఫ మునగాల మోడల్‌ స్కూల్‌కు బదిలీపై వెళ్లారు.